M. 3813

చందా దారులకు

ఇస్తున్న వస్త్రాపరణము గోల్కొండ పూర్తియైనవారి సంబర్లు

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవారకాలీయ పత్రిక

సంపుటము ౧౯ ● హైదరాబాదు ... తారణ సం. ఆశ్వీజ బ. ౯ [౪ ౧౦ ౧౯౪౪] సోమవారము ● సంచిక ౪౭

ఇక ముందు యుద్ధం తీవ్ర రూపం దాల్చగలదు

జర్మనులు ఏథెన్సును విడిచివెళ్ళిరి

అన్ని రాజ్యాలపైన శేషము సర్వ శక్తులతో విరుచుకు పడుతున్నాము; మామూలుగా చాలా తీవ్రమైన పనులలో విమానం దెబ్బతినలేదు. కాని జర్మను జపాను సైన్యాలు ఘాటైనప్రతిఘటన చేస్తున్నవి. కట్టుదలతో నిలిచి పోరాడుతున్నవి శత్రు ప్రతిఘటన శక్తి తగ్గలేదని వాషింగ్టనునుండి వెలువడిన రూజువెల్టు ప్రకటన తెలుపుతూవున్నది

అమెరికా యుద్ధశాఖామంత్రియైన స్టింసను ప్రకటన పైవిషయాన్ని బలపరుస్తూ వున్నది.

ఫ్రాన్సు, జర్మను రంగాలలో యుద్ధగతి పరిశీలిస్తూ రాటర్డాం మరియు ఆమ్‌స్టర్‌డాం వద్ద జర్మనులు తీవ్ర ప్రతిఘటన చేయవచ్చును. అంతేగాక సాధారణంగా యూరోపులోని అన్నిరంగాలలో ముఖ్యంగా ఫ్రాన్సు జర్మను రంగాలలో యుద్ధం తీవ్రరూపం దాల్చవచ్చు. అంటే దుస్సాధ్యకాలవచ్చునన్నమాట అని అంటూ తాను పైచెప్పిన ప్రాంతాలలో ప్రతిఘటనకు ఈ క్రిందికారణాలు తెలుపుతూ వున్నాడు జర్మనులు తమ పొలిమేర చుట్టు రక్షణ శ్రేణిని నిర్మించుకున్నారు. కొత్తసైన్యాలను సమకూర్చుకున్నారు. పడమటి శ్రేణిని బలపరచుకోటానికి చెదిరిపోయిన తమ సైన్యాలను సమాయత్తపరచుకొంటున్నారు.

"శత్రుసైన్యాలు పలాయనం చిత్తగిస్తూవున్న వ్యుడే శక్తిసామర్థ్యాలను ప్రదర్శించి ఇటలీలో శత్రుశేషం లేకుండా చేయాలి" అని జనరల్ అలెగ్జాండర్ రేడియోద్వారా విజ్ఞప్తి చేసినాడు.

ఫ్రాన్సురంగం

నాన్సీకి ఆగ్నేయముగా జర్మనులు చేసిన ఎదురుదాడి చెదర గొట్టబడింది. ఎపినాల్ వద్ద యుద్ధం సాగుతూనేవున్నది.

జర్మన్ రంగం

ఆకెన్ దగ్గర సీగ్‌ఫ్రీడ్ శ్రేణిని అమెరికనులు ఛేదించి వుండిరి. దానికి ఉత్తరాన ఉన్న ఉబ్బాచ్ ప్రాంతములో గూడా శ్రేణి ఛేదింప బడ్డది ఈ గండ్ల ద్వారా ముందుకు సాగిపోవాలని అమెరికన్ దళాలు తీవ్ర ప్రయత్నం చేస్తూవున్నవి.

జర్మను ప్రాంచర్ దళాలు అడ్డు తగులుతూ వున్నవి. జర్మను విమానాలు వాటికి సహాయ పడుతూ వున్నవి.

ఎంత ప్రతిఘటించినా అమెరికనులు పురోగమిస్తూనే వున్నారు. రెగన్సుబర్గు ఆగ్నేయంగా వున్నది అంతేగాదు హాలెండు సమీపంలో సీగ్‌ఫ్రీడు శ్రేణికి సురోగండి పడ్డది.

ఇటలీ రంగం

ఎమిలియా రాజ్యానికి బొలోనా ముఖ్య నగరం. మిత్రపంచమదళ. ఒక వైపునుండి పురోగమిస్తూ ఈ నగరానికి ౧౮ మైళ్ళదూరంలో వున్నారు. అమెరికన్ దళాలుగూడా మరోవైపునుండి ౧౮ మైళ్ళవరకు వచ్చిచేరినవి. అయితే ఇవి తోయిసాను సముద్రాన్నా అడ్రియా మైళ్ళదూరంలోనే వున్నవి.

ఏడ్రియాటిక్ రంగములో భారత బలాలు శాల్టోకొటో నగరంనుండి శత్రుసైన్యాన్ని తరిమివేసినవి. అమెరికన్ దళాలు మాంటె బెలీరి అనే ఎత్తుగడ్డ వశపరచుకున్నారని ప్రధానసైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతూవున్నది.

గ్రీస్ రంగం

గ్రీకు దీవులలోను అల్బేనియాలోను మిత్రసైన్యాలు పారాషూట్లద్వారా విమానాల ద్వారా ఓడల ద్వారా దిగినవి. ఏథెన్సుకు ౧౦౦ మైళ్ళదూరములో శత్రు మిత్రసైన్యాలు తీవ్రంగా పోరాడుతున్నవని యుద్ధకార్యాలయ ప్రకటన తెల్పుచున్నది

గ్రీసు రాజధాని నగరమైన ఏథెన్సును జర్మనులు విడిచి వెళ్ళుతున్నారని అంకారా రేడియో వార్త తెలుపుతూ వున్నది.

ప్రపంచజ్యోతికి ఖండాంతర జోహారులు

అమెరికాలోని ఇండియా లీగ్ యాజమాన్యాన న్యూయార్కు పురమందిరంలో గాంధి జయంతి వైభవంగా జరుపబడ్డది. డాక్టర్ కృష్ణలాల్ శ్రీధరణిగారు సభ్యనిస్తూ ఇట్లు సెలవిచ్చిరి.

"శాంతి సమావేశానికి మహాత్ముని, పండిత నెహ్రూను, జనాబ్ జిన్నాను ఆహ్వానించవలెను. ఆ సమావేశానికి మహాత్ముడు అధ్యక్షత వహించవలెను ఏసు క్రీస్తు పిదప మహాత్ముని మించిన శాంతి ప్రేమికుడు పుట్టలేదు. శాంతిసమావేశానికి మహాత్ముడు అధ్యక్షతవహిస్తే పూర్వులవలె తమలోనున్న శాంతిసూత్రను తరిమి వేశినారనీ చివరకు విలువలేకపోయారనే అపనింద మనకు రాకుండ పోతుంది

మహాత్ములకు మహాత్ముడు

కమ్యూనిస్టు రచయితయైన "హావర్డు ఫాస్ట్" "ఈ ప్రపంచం చాలాభయంకరమైనది అతిదారుణమైనది ఇందులో జన్మించిన మహాత్ముడు మానవజాతి నాశనంకాకుండ వుండటానికిచక్కని ఆధ్యాత్మిక రాజకీయవాదాన్ని లేవదీసినాడు. మహాత్ముడు గొప్ప సైనికనాయకుడు. ఆతన్ని మానవులేగాదు మహాత్ములు మన్నించగలరు

......

మనభూగోళంమీద మహాత్ముని మించిన వ్యక్తి లేదు.

"మహాత్ముని జీవితం శాంతి అహింసలతోను ఇటు ఓర్పు ఆటుసాహసంతోను నిండియున్నది. మంచిలో ఆతనికి అగాధమైన నమ్మకముయున్నది. మన ఊహకు అందనట్టి అనేకగొప్పవిషయాలను ఆయన దృష్టించగలడు అంతేగాదు ఆయనకు మానవులపై అపారమైన నమ్మకమున్నది. ఆయన తొందరపడడు అపనమ్మకం చేపడడు. అంతిమ విజయం ఆయనకే సిద్ధిస్తుంది."

ఇవి అమెరికన్ మిషనరీ సంఘాధ్యక్షుడైన జోన్సుగారి అభిప్రాయాలు.

.....

జెకోస్లోవేకియా అధ్యక్షుడు బెనిష్ ఇచ్చిన సందేశమిట్లున్నది.

నేను వ్యక్తిగతంగానూ నాదేశప్రజల ప్రతినిధిగాను భారత ప్రజానేతయైన మహాత్ముని అభినందిస్తున్నాను. వారికోరిక సిద్ధించుగాకయని చిరాయుష్మంతులై యుందురుగాకయని నేను హృదయపూర్వకంగా అభిలషిస్తున్నాను.

"నేడు మహాత్ముని ౭౫ వ జన్మదినం అయితే నేను ౭౫ వ జన్మదినమైయుంటే బాగుండేది" అని బెర్నార్డుషా ప్రపంచవిఖ్యాత రచయిత సందేశ మిచ్చినాడు;

మహనీయుల తమ సందేశాలిస్తున్నారుగదా యని క్రిప్సుగారుగూడా పత్రికావిలేఖరి ప్రశ్నించగా మౌనం వహించినాడట. కాని ఆయన భార్య మాత్రం సందేశమిచ్చినది.

రాజువెల్టు మహాత్మునికి ఉత్తరం వ్రాసినమాట నిజం

కాంగ్రెసు వాదుల నిర్బంధన జరిగిన ౧౯౪౨ సంవత్సరపు కష్టకాలంలో హిందూదేశ విషయము అమెరికాలో అంతప్రాముఖ్యత వహించలేదు. అయినా రూజువెల్టు మహాత్మునికొక లేఖ వ్రాసినాడని, కాని ఆతొందరగా మహాత్మునికి అందజేయబడలేదు. హిందూదేశం చేరేవరకు మహాత్ముడు నిర్బంధంలో వుండెను.

రూజువెల్టు ఉత్తరం వ్రాసినాడని ప్రచురించిన రూపాన్ చెప్పుతున్న వ్యక్తికి లండన్ నిరాకరించింది

కాని నిజానికి రూజువెల్టు మహాత్మునికి లేఖ వ్రాసిన మాట ముమ్మాటికి నిజం ఆలేఖలో సర్వజాతులు న్యాయంగా ప్రవర్తించే అట్టు చేయటానికి అమెరికా సంయుక్త రాష్ట్రాలు పాటుపడుతాయి. సర్వప్రపంచాన్ని జయించాలనే అక్షరాజ్యాల ప్రయత్నాలను తుద ముట్టించవలెను. ఏ జాతియొక్క స్వాతంత్ర్యమైన సురక్షితముగాను గనుక న్యాయానికి ప్రజాస్వామ్యతత్వానికి విజయం చేకూర్చటానికి హిందూదేశం మిత్రరాజ్యాలతో కలిసి వుండాలని మహాత్ముని రూజువెల్టు కోరుతున్నాడని, తనకు విశ్వసనీయమైన మార్గాల ద్వారా తెలిసిందని హిందూస్తాన్ ఢిల్లీ విలేఖరి తెలుపుతున్నాడు.

మాడపాటివారి షష్టిపూర్తి

శ్రీరాజా పండిత రాయ: హనుమంతరావు పంతులుగారు మన రాష్ట్రములో ప్రజోద్యమములకు అపారమైన నిష్కామసేవ చేసినారు మహారాష్ట్రమను ప్రత్యేకముగ తెలంగాణ యందంతి ప్రతిరాజ్యాంగ రాజకీయ విద్యాది రంగములలో వీరు కూడా వారిపేరునను పొందినవి కానవారు వారు ఆంధ్రోద్యమమును ప్రజాగ్రంథాలయమును పాఠశాలలను స్థాపించేసి వాటి అభివృద్ధికి నిరంతర కృషి సల్పినారు ఆంధ్రులకు నిర్వాహక వర్గమనే తెలుగు వారిలో దేశాభిమానమును ఆత్మగౌరవము రాజకీయ భావములను వృద్ధిచేసినారు నేటి ఆంధ్రోద్యమమునకు రాయలవారు దెంబాలిగఁవున్నర పాదలు పరోపకారిణి పాఠశాలలు మున్నగు ఎటికెక్కోవంతమైన అభివృద్ధి వారిసేవకు శాశ్వతచాటువున్నవి వారిని ప్రథమనగరమునా ప్రథమయుడు రాష్ట్రములో ఉండవని చెప్పవచ్చును

వారి శిష్యుడు ౬౦ సంవత్సరాలు నిండుచున్నవి ఆంధ్ర ప్రజాహిత కార్యకర్తలు మరియు ప్రజా సంస్థలు వారి షష్టిపూర్తి మహోత్సవమును వారిసేవకు తగినట్లు జరిపి తమ కర్తవ్యమును నెరవేర్పవలసి యున్నది కనుక బాధ్యతగల ఆంధ్రనాయకులు తొందరగా ఈ విషయమును గమనించి తమబాధ్యతను నెరవేర్చవలెను

వెంకట రంగారెడ్డి

ఆంధ్ర మహాసభ

కార్యకారిణీసంఘసమావేశము

౨౮-ఆగష్టు ౧౯౪౪ వ తేదీన ఆంధ్రమహాసభ కార్యకారిణీ సంఘసమావేశము జరిగినది.

గాంధీజయంత్యుత్సవములకు అవకాశములేనందున స్థాయిసంఘసమావేశానికి ఇదివరకు నిశ్చయింప బడిన తేదీలు మార్చి ౨౨, ౨౩ అక్టోబరు ౧౯౪౪ వ తేదీలలో జరుపుటకు తీర్మానించనైనది.

ప్రభుత్వం నూతనంగా నిర్మాణించుచున్న ఖమ్మంజిల్లాకు, అన్ని తాలూకాలకు సమానంగా అందుబాటులో వున్న కొత్తగూడెం పట్టణాన్ని జిల్లా ప్రధానస్థానముగా చేయవలసిందనియు అట్లే ఆంధ్ర ప్రదేశమునకు ఖమ్మంమెట్టుపట్టణమే కేంద్రమనియు ఈ విషయమున ప్రభుత్వము చేయుచున్న ఆలోచనను దృష్టియందుంచుకొని ఖమ్మంమెట్టు పట్టణమునే ఖమ్మంజిల్లా ప్రధానస్థానముగా నిర్ణయించవలెనని యీసభ తీర్మానించబడినది

పాత సిర్పూర్ (బట్టలమిల్లు) కార్మికుల న్యాయమైన కోర్కెలను యాజమాన్యము నిరాకరించినందున కార్మికులు సమ్మెకట్టిరి సమస్యను ప్రభుత్వము పరిష్కరించవలెనని సభ తీర్మానించినది.

సత్ర యాగము

ఎలమంచిలి

రెండు నెలలు సుందరకాండ పారాయణ, మాలినీదేవి స్తోత్ర పూజ తరువాత ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు (౨౦-౯-౪౪) సత్రయాగము ప్రారంభమైనది ఏకాదశ రుద్రాభిషేకములను సహస్రనామ పూజలను జప పారాయణ సంకీర్తనములను జరిగినవి- రామకోటి శివకోటి పూజలు కూడ చేయ మొదలు పెట్టిరి,

మాకెళ్ళ రామచంద్రశాస్త్రి

కార్యదర్శి

మహాత్ముని జన్మ దినోత్సవం

ఆంధ్రజాతీయ పక్షము బహిరంగసభ

గాంధి మహాత్ముని ౭౫ వ జన్మదిన మహోత్సవ సందర్భమున ౨ వ అక్టోబరు సరియగు ౪ ఆబాన్ సోమవారం సాయంకాలం ఆరు గంటలకు హిమాయత్ నగర్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేయనయినది దీనికి విఖ్యాత వక్తలుగు శ్రీ కాశీనాధరావు వైద్య గారధ్యక్షత వహించెదరు. కావున నగర వాసులు అధిక సంఖ్యలో సభలో పాల్గొని మహాత్మునియెడ్ల తమకు గల వారి భక్తి భావమును వ్యక్తపరచవలె ప్రార్థించుచున్నాము

విధేయుడు

బూర్గుల రామకృష్ణారావు

ఆంధ్రజాతీయ పక్షము

విలేఖకులు గమనించండి

ముఖ్యముగా ఆంధ్రమహాసభ వార్తలైన సూర్యాపేట, కరీంనగరు, భువనగిరి మున్నగు ప్రాంతాలనుండి. సభ విలేఖకులు ధాన్యసంగ్రహణవార్తలు ఘాటుగా ఆరోపణలతో కూడినవిగా చాలా పెద్దవిగా పంపుతారు అవన్నీ ప్రకటించితే వారివార్తలకే సరిపోతుంది ప్రకటించ కుండ వుంటే వారికి ఆగ్రహము కలుగగ వచ్చునని గ్రహించి విలేఖకులంతా సంగ్రహముగా ముఖ్యమైన వార్తనే పంపవలెను. ధాన్యసంగ్రహణ వార్తలన్నీ విలేఖకుల పేరులతో ప్రకటింతుము ఇది గమనింప వలెను.

గో. ప. సం.

గోలకొండ పత్రిక

...తారణ సం॥ర అశ్వీజ బ ౧౦ సోమవారము

భిన్నజాతి సిద్ధాంతము

హిందువులు వేరేజాతి ముస్లిములు వేరేజాతి అని అంటే మీకూ మాకూ పొత్తు కుదురనే కుదురదు అని బల్లగుద్ది చెప్పుట అని అర్థము హిందూ ముస్లిం నాయకులలోనే యీ దురభిప్రాయములు ప్రబలియున్నవి. జనసామాన్యములో ఈభావములు వారు నాటుటచేత వ్యాపించుకొనుచున్నవి. లేకున్న ఇదివరలో పల్లెలలో హిందూ ముసల్మానులు వీరు వేరు [illegible] ఏవిభేదాలను పెట్టుకొనక కలిసి మెలిసి యుంటూవచ్చినారు.

మతభేదమువల్ల జాతిభేదము కానేరదని గత సంచికలో తెలిపినాము. ముసల్మానుల సమస్య ఒక్క హిందూస్థానములోనే కలదా? లేక ఇతర దేశాలలోకూడా కలదా? ఇతర దేశాలలోకూడా ముసల్మానులు అల్పసంఖ్యాకులుగా వర్తించుచున్నారు. చీనాలో రెండున్నరకోట్ల ముసల్మానులున్నారు. రష్యాలో కొన్ని లక్షలమంది ముసల్మానులున్నారు. అల్బేనియాలో ఉన్నారు. బల్గేరియాలోవున్నారు. రుమేనియాలో ఉన్నారు. సిరియాలో ఉన్నారు. కొంత సాగరదీవులలో ముఖ్యముగా జావాసుమిత్రాద్వీపాలలో ఉన్నారు. ఏయే ప్రాంతాలలో వారున్నారో ఆప్రాంతాలలోని భాషయే వారి మాతృభాష. చీనాలోని ముస్లిములు ఉర్దూమాట్లాడరు. అరబీవాడుకలూడా యెరుగరు. ఫార్సీ ముఖముకూడా చూడలేదు. వారు చీనాభాషనే మాట్లాడుదురు. జావాసుమిత్రా ద్వీపాలలోని ముసల్మానులు మాభాష హిందూ బౌద్ధద్వీపనివాసుల భాషనుండి భిన్నించిన ప్రత్యేకభాష అని వాదించలేదు. మేము వేరేజాతివారం. జావాసుమిత్రాను తుంటలు తుంటలు చేసి మేము ఉండే ప్రాంతాలను మాకిచ్చివేయండి అని తగవులు పెట్టుకోలేదు. రష్యాలోని ముసల్మానులు మేము వేరే ఇస్లామీరాజ్యం వేరే పాకిస్థాన్ స్థాపిస్తాము మాదిమాకు కోసియిచ్చివేయండి అని అల్లరి చేయలేదు. సిరియా కథ అయితే అడ్డమే తిరిగింది. సిరియాలో అరబ్బులున్నారు, యహూదీలున్నారు. యహూదీలకు సిరియాలో కొంతభాగం యహూదీస్థాన్ గా ఏర్పాటు చేసియిచ్చుటకు 30 ఏండ్లనాటి యుద్ధలో మిత్రమండలివారు మాట యిచ్చియుండిరి. యహూదీయులూకూ అందొక భాగాన్ని ప్రత్యేకించి ఇయ్యండని తగవులాడుచున్నారు. అరబ్బులు అది కానేరదు. దేశాన్ని కోతపడనీయమని తగవులాడుతున్నారు. సిరియాలో ముసల్మానులు తమ పాకిస్థానును స్థాపించుకొని వేరుపడరాదా? ఇతరదేశాలలో ముసల్మానులు కోరనట్టి పాకిస్థానును హిందూస్థానములో కోరుతున్నారు.

పాకిస్థాన్ కావలెనని కోరుటయేల? హిందువుల ఆధిక్యాన్ని ముసల్మానులు సహించనే సహించరట! ఈ దేశములో హిందూరాజ్యమే ఎక్కువగా ఉన్నారు వారిని పాకిస్థాన్ వచ్చినతర్వాత ముసల్మానులు సహిస్తారా? మరి సహించనే సహించరని తెలి[illegible] దా! సహించవ[illegible] కాశ్మీరుసంస్థానము, పంజాబు[illegible]సంస్థానాలు మాయమై పోయి[illegible] [illegible]ంచవచ్చునుకదా! హిందువుల ఆధిక్యము బాగాలేదు. కాని ఇంగ్లీషువారి ఆధిక్యం బలే పసందుగా ఉన్నదేమో? బ్రిటిషు ప్రభుత్వము క్రింద ముసల్మానులు హిందువులతోపాటు గులాములైనా యమ కేమిష్ట కాదు. హిందువుల ఆధిక్యం ఇప్పుడులేదు [illegible] వచ్చేది అబద్ధం. ముందు కాలములో ఒకవేళ వచ్చినాను లేక అట్టివారు భగవంతుడు ఉభయులూ హిందూస్థానానికి స్వరాజ్యం ప్రసాదిస్తే అప్పుడు హిందూ ముసల్మానులు భారతదేశ రాజ్యానికి సమాన భాగస్వాములగుదురే కాని ఒకరు ఎప్పుడు ఒక పడగాములు అన్నమాటయే యుండదు. గరదృష్టవశాత్ ముస్లిముల శక్తి హీనత చేత దేశములో ఎక్కువమంది హిందువులేనని యుండిపోయినారు. దానికి తెల్లకిందు చేయుటకు ముస్లింలీగుకేత కాకపోయినది. అందుచేత పాకిస్థాన్ కావలెనంటారు. పాకిస్థాన్ లో హిందువులు ముసల్మానుల గులాములైయుండవలెను కదా. హిందూస్థాన్ లో ముస్లిములు హిందువుల ఆధిక్యాన్ని సహించకపోతే హిందువులు పాకిస్థాన్ లోని ముస్లిం ఆధిక్యాన్ని సహింతురా? మేము నరేసరీఫు ప్రకారం ధర్మరాజ్యం చేస్తామని లీగువారు అంటున్నారు. బ్రిటిషువారి ఫిరంగుల నీడలోనే కోహాట్ ముసల్మానులు ఏడే నిమిషాలలో క్షణంలో అచ్చటి హిందువులను వెళ్ళిపోండి అని భయపెట్టిరి హిందువులలో చాలామంది జోహారు, అని కోహాట్ వదలిపెట్టిపోయిరి. ఇది తనచల్లని తెల్లని ప్రభువుల పరిపాలనలో జరిగిన సంఘటనము. ఇక పాకిస్థాన్ లో హిందువులను లీగువారెట్లు పరిపాలింతురో యేమో ఊహించుకొనవచ్చును. సింధుసూబా ఏర్పడి సరిగా కొన్ని ఏండ్లుకాలేదు అక్కడ జరిగే హత్యలు అక్కడ హుర్రులదబ్బాబా వింటూనే ఉన్నాము. సర్వసన్నాహసహ సామ్రాజ్యశక్తిమంతులైన ఇంగ్లీషు ప్రభుత్వమువారే ఈహుర్రులను అణచలేదు. సరిహద్దుసూబాలో దినం మనుష్యులను లేవనెత్తుకొనిపోవుట వారి ప్రాణదానం వేలరూపాయలనజరానా [illegible], అరడజను ఆఫ్రీడిలవల్ల హత్యలుజరుగుటలు వింటూనేఉన్నాము. సామ్రాజ్యదస్తమించని సామ్రాజ్య [illegible] ప్రభుత్వము వారే ఆఫ్రీడీలు [illegible]లను అణచలేక కోట్లకొలది రూపాయిలు వ్యయంచేసి [illegible] నాటిలో బాంబులు వర్షం [illegible] యుద్ధాలు చేసి ఆఫ్రీడీలను [illegible] లేనివారు లేరు [illegible] పాకిస్థాన్ వారికెట్లు బుద్ధిచెప్పగలరోయేమో? [illegible] గాలునే [illegible] జరుగక [illegible] నిర్మూలం చేసేశక్తి పాకిస్థానుకుండునా? బ్రిటిషువారికే లొంగనట్టి పాకిస్థానుకు [illegible]

మతం భిన్నమైతే జాతి భిన్నమౌతుంది అని లీగువారు జిన్నానాయకులు అంటున్నారు. ఇదే [illegible] అఖండ [illegible] భారతీయులు [illegible] మేముంతాటికజాతివారం. అది భారతజాతిని గంథిరోవన్యాసం జాడించియుండిరి. ముస్లిం ఏండ్లలోపలనే ముసల్మానులు ప్రత్యేకజాతిగా ఏర్పడినారని ఈలెక్కవల్ల స్పష్టమౌతున్నది.

మతంభిన్నమైతే జాతిభిన్నమౌతుంది అనేవాదం జిన్నాగారిదాడు లేవదీసినారు. భారతదేశములో చరిత్రప్రారంభమైననాటినుండి భిన్నమతాలు సృష్టియగుచూ వచ్చినవి. భిన్నమతాలలో ఘోరకలహాలుకూడా చెలరేగెను హిందువులలోనుండియే జైనులేర్పడిరి బౌద్ధులేర్పడిరి. వారు అహింసాస్త్రాన్ని శరణస్థానాన్ని కోల్పోని వేరుపడకపోయిరి. క్రీస్తుశకము ౫౦ లోనే సిరియనులు క్రైస్తవులనుశాఖ [illegible] తామసుచేత మద్రాసు మలబారులకు కొందరేర్పడిరి. ఆనాటినుండి ఈనాటివరకు క్రైస్తవ వ్యాప్తిజరుగుచునేయున్నది. హిందువులలో కుటుంబవ్యాప్తి అస్పృశ్యతా ఘోరకళంకమువల్ల లక్షలకొలది క్రైస్తవులైనారు. పాశ్చాత్యవారుకూడా భారతదేశమున వ్యాపించి యిక్కడనే నిలిచిపోయినారు క్రైస్తవులు జన్మస్థానమును పాలస్తీనాన్ని అగ్నిస్థానాన్నికోరుకొంటూ, [illegible] ఒకకోటికిపైగా క్రైస్తవులు వారు తమ సభలలో వెల్లడిస్తూ ముఖ్యాంశీ [illegible] అంటున్నారు. తాము భిన్నజాతివారని భావించుటలేదు. క్రైస్తవులు ఎన్నిలైనా నాటుపాస్కి జోర్డన్, జెరూసలేం మున్నగువని పీఠమున్నగులో ఉన్నందున వారాదిక్కునొక్కమై యాత్రలు చేయుటలేదు. హిందువులు క్రైస్తవులైనంతకే వేషాలు మారులేదు. రూపాలనూమారలేదు. గ్రామాలు మారుటలేదు హిందువులకూ క్రైస్తవులకూ సమరసభావం ఏర్పడినదో అదేసామరస్యం హిందువులకూ ముసల్మానులకూ ఏల యేర్పడదు? అది నాయకుల లోపం. ఆభావనను వారు ప్రజలకు బోధించుటలేదు. మీరు వేరు మేము వేరు. మీకూ మాకూ పొత్తుభాగం మాకు పాలుభాగం సక్రమంగా గావాలె లెక్క చూసుకోండి మాకు ఆలెక్కప్రకారం మా లెక్కల ప్రకారమే కేసు భాగాలు పెట్టినట్లుగా పంచియిచ్చి తీరవలసినదే ఇంకేమున్నది [illegible] చెప్పితే వినమే మేమే భాగం [illegible] మేమే ఏలుతాం [illegible] వింటారా? వినకుంటే ఇంటికి తాళంవేస్తాం. భూమిలో పెట్టి అందరం ఇట్లె గుర్రంగిరి చేస్తాం అని బోధించితే సామరస్యం కుదురుతుందా? శాంతముగా అందరూ ఆలోచించండి.

జపానులోను చీనాలోను నానా మతాలవారున్నారు. సంఖ్యగా షింటో, బౌద్ధ, ముస్లిం, క్రైస్తవ మతాలవారున్నారు. [illegible] ఒకే కుటుంబములో నాలుగు మతాలవారునూ ఉన్నారు. భార్యదొక మతం భర్తదొక మతం తండ్రిదొక మతం తల్లిదొక మతం [illegible] కుటుంబ [illegible] ఎవరిపూజలు వారివే. [illegible] [illegible] పీకులాడుకొనరు. "పిన్నపెద్ద" [illegible] [illegible] పగులుటలేదు. [illegible] విభాగాలు [illegible] పాకిస్థానా తేర్పడుట [illegible].

ఎవ్వరికి పుట్టు [illegible] ముస్లిం నీకును పుట్టవేలు? [illegible] తాళాలుకొట్టనేల? ముందు కాలములో దుఃఖములో తాళాలు కొట్టవారే చప్పట్లుకొట్టుకొనుట. ఎదురుకొట్టుకొనుట సంభవిస్తుందనే దూరదృష్టి, మనకులేక పోయెను.

లీగువారు దేశభక్తితో లేమంటున్నారు, మాపాలి భాగమిస్తేనే మేము స్వాతంత్ర్యానికి పోరాడుతాము అంటారు. అయ్యో మీరు సహాయం ఏవిధముగా నైనా కోరుతాము అని కాంగ్రెసు అంటారు. వారనే కొద్దిలీగువారు బిగుసుకొని కరించుచున్నారు. కాంగ్రెసువారి విధానంతప్పు విధానం. దేశస్వాతంత్ర్యం ముస్లిముల సహాయం లేనిదిలభించదు పాకిస్థాను వచ్చినతరువాతనే లీగువారు స్వాతంత్ర్యానికి సుముఖులౌతారని భావించి [illegible] అడిగిందంతా ఇస్తే హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, ఒప్పుకుంటారా? దేశములో అంతర్యుద్ధాలు చెలరేగి తీరును. దానికి మారుగా వడ్లవాని బండివస్తే మాబండి వస్తుందని పాకిస్థాను కోరని వారుతా ఊరకుంటమేమి.

మనం కొత్తాబ్దా. పాటు గులాములుగా ఉన్నాము. ఇంకా ఒక అర్థ శతాబ్దం గులాములుగా ఉండవలసివస్తేనేసంకటం ప్పెన్నిమనం దిద్దగలమా? లీగువారికిని స్వాతంత్ర్యాభిమానం కలిగిననాడే అందరూ కలిసి ప్రయత్నం చేయవచ్చును. కానిమీరు ఏ పాడు అంటే ఇంకొకరు కోటాను అనేవాళ్ళను లీగుబెదరిపులకులలోనే వారు కోరేవారి కొక్కటి వరాలన్ని ఇచ్చుకొనుటకీ వర్గాలకంటటి గ్రహచారము మేము మారించి?

అఖిల భారత

నూతన నియమావళి

—౨—

ఏ సంస్థనైనా ప్రజాస్వామ్యంలోనికి తీసుకపోయేది ప్రజాతంత్రం తప్పకుండా స్వతంత్రతయే. అయితే ఆ ప్రజాతంత్రంతో పాటు అప్పుడు అనాచారాలు రావులేకుండా మాడాలి. భారతదేశంలో అఖిలభారత కాంగ్రెసువలె [illegible] [illegible] అంతర్విభాగాలు [illegible] అవినీతి అనాచారాలకు [illegible] [illegible] ఈ ప్రజాస్వామ్యం ఎప్పుడు కీలక విరుద్ధముగా ఎంతో ప్రతికూలతలను సాధిస్తూ నేయున్నది.

ఈ కట్టుబాట్లకు సరిగా ఎన్నికలకు పూర్వము కనీసం పరుసగా ౧౨ మాసములు కాంగ్రెసు యొక్క సభ్యుల రిజిస్టరులో తమపేరు నమోదు ఆయినట్టి ధృవపత్రం చూపించవలెను. ప్రాథమిక సభ్యుడుచు ఎన్నికలలో కనబడగల కీర్తిప్రతిష్ఠలు [illegible] ఉపయోగపడుతూవుండేది [illegible] ఉపయోగార్థం ఓట్లు సంపాదించుటకై నానాధాలు సభ్యులను చేర్పించే దురాచారం మాడా రూపుమారుతుంది.

హైదరాబాదులోని మన ఆంధ్రమహాసభ అఖిలభారత కాంగ్రెసుకు సహితం దాటి ముందుకుపోయి ది ౧౯౪౫ సంవత్సరంనుండి పాలణాను అనాచారాలపై [illegible] పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గుర్తించిందా కాంగ్రెసు గుడ్డిగా [illegible] అవినీతి అనాచారాలు [illegible] అఖిలభారత కాంగ్రెసు [illegible] నిర్మాణాలలో ఒక్కటైనా మన ఆంధ్రమహాసభ నూతన నియమావళిలో చెప్పకనే [illegible].

[illegible] ప్రాథమిక సభ్యులను చేర్పించే విషయం [illegible] విశదీకరిం [illegible] బహుమాన అర్ధరాత్రివరకు అని నిర్ణయించబడింది మహాసభా ఎన్నికల [illegible] [illegible] నూతన నియమావళిలో ఈ ప్రకార కేవలం బహుమానం [illegible] భర్తీచేయబడ్డ — లేక అయిన ప్రాథమిక సభ్యులు [illegible] జరిగే ఎన్నికలలో పాల్గొనుటకు కొత్తగా అభించిన ఓటుహక్కును చలాయించవచ్చు అంటే మహాసభ రిజిస్టరులో [illegible] సభ్యులను నిర్ణయం చేస్తే [illegible] [illegible] ప్రాథమిక సభ్యుల పేర్లు రిజిస్టరులో ఎక్కుతూ ఉంటాయి. కావున ఎవరు [illegible] అయిన మహాసభలో —

[illegible] ఎన్నికలు జరిగేటప్పటికి:- ఇట్టి నియమావళితో ఒకవేళ సభ్యులు ఓటు [illegible] పార్టీలు ఏర్పడినప్పుడు ఆపార్టీలన్నీ కలియుండి [illegible] మహాసభ ఎన్నికలకు [illegible]

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

స్థాయీసంఘ సమావేశము

చిత్తు తీర్మానాలు పంపించు తేది

కార్యకారిణీ సంఘ తీర్మానము ప్రకారము స్థాయీ సంఘ సమావేశము ౨౨, ౨౩ ఆబాను ౧౩౫౫ ఫ సలీ [illegible] సమావేశము జరుగును. తీర్మానాలు ప్రతినిధులు స్థాయీ సంఘ సభ్యులు తమచిత్తు తీర్మానాలను స్థాయీసంఘ కార్యాలయానికి ౧౫ ఆబాను తేదీలోగా పంపించవలెయునని ప్రార్థించుచున్నారు.

ఇట్లు విధేయుడు
బి. [illegible]రెడ్డి కార్యదర్శి

దసరా ఉత్సవములు

ఆర్యసమాజము

[స్వ: వి.] నారాయణగూడ

నెప్టంబరు [illegible] తేదీన సమాజ మందిరమున ఆర్యసమాజమువారి ఆధ్వర్యమున దసరా ఉత్సవము మరియు ఆయుధపూజ జరిగెను. సాయంకాలము ౫ గంటలకు [illegible] సమావేశము జరిగెను. అందులో శ్రీమాన్ దాక్టరు [illegible] గారు కోనాటి [illegible] గారు [illegible] సదరు [illegible] కవ్వా అప్పల రెడ్డిగారు దసరాపర్వమును విశదీకరించుచు ధర్మోపన్యాసములను ఇచ్చిరి. సమాజ [illegible] ప్రత్యేకతను [illegible] ఆర్యధర్మమును ప్రతిష్ఠాపనచేయవలెనని ప్రబోధించిరి. ఓం ధ్వజమునకు [illegible] తీసుకొని [illegible] [illegible] ఆర్యుల అధికారము [illegible] విద్యా మిత్రగారు [illegible] స్త్రీ పురుషులు విచ్చేసి సభాంతమువరకు శాంతచిత్తులైయుండి కార్యక్రమము [illegible]

పూర్వము వారా [illegible] ప్రౌఢమిక సభ్యులను నిర్మించవలసినవారు తమ శక్తి సామర్థ్యాలను వినియోగపరచి ప్రజోపయోగకరమైన నిర్మాణ కార్యక్రమాన్ని మనోవదవేయవలసి కూడా జరుగుతుంది. అన్నిపార్టీలు [illegible] ప్రాథమిక సభ్యుల సముపార్జనలోనే వినియోగపడుతూ [illegible] పాథమిక సభ్యుల ఎంతవరకు ఆంధ్రమహాసభ ఉద్దేశ ఆదర్శాలలో ఏకీభవించుచున్నది ఎంత విశ్వాసము కలిగియున్నది తెలుసుకొనటానికి అవకాశం లేదు — అవసరమూ లేదు.

ఇపుడు ఎన్నికల సందర్భములో ఓటు ఇచ్చేవారు యథార్థంగా ప్రాథమిక సభ్యులా? కాదా? అని ధృవపరచవలసిన నిబంధన కూడా లేదు అఖిలభారత కాంగ్రెసులో ఇట్టి నియమం ఉన్నది. అందువల్ల సభ్యులు [illegible] సహితముపన్యాసముయినవారి ఎవరినైను మేనాళ్ళ ఎన్నికలలో [illegible] అవకాశం లేదా ఉన్నది ఎన్నికల సమయంలో తిరాపోలింగు ప్రదేశాలలో ప్రతి ఓటరును పరీక్షించడంకూడా కష్టము కనుక [illegible] అహింస [illegible] విశ్వాసము లేని పార్టీయేదైనా ఉంటేనా! ఇంకా వేరే చెప్పేదేము ?!! ఎన్నికలు జరుగ వచ్చు కాబట్టి మన ఆంధ్రమహాసభ నవరించబడ్డ నూతన నియమావళిక్రింద ఇట్టి అవకాశములు అవినీతి అనాచారాలు జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నవి.

ఆంధ్ర [illegible] ఎన్నికలలో పోటీ చేయక [illegible] కాబట్టి [illegible] ఈ అవినీతి అనాచారాల సంభవంకూడా ఒక ముఖ్యకారణం కాని ఇంతకు పూర్వమున్న నియమావళిలో అవినీతి అనాచారాలకు అవకాశం చాలాతక్కువ [illegible] [illegible] అవకాశం చిన్నది.

తీరు తీరు [illegible] [illegible] ప్రజాసంస్థలు ఈ దిశ సాధింపజేయవలసినదేమిటి? అనేది పెద్దపశ్న. మనమూ మన ప్రజాసంస్థలు ఎప్పుడూ నేరాలు మోపుతూ ఉంటాము — ప్రభుత్వము మీద — ప్రస్తుత ప్రభుత్వ వ్యవస్థమీద — ఎంతో కల్లు — ఎంతో అవినీతి దురాచారాలు — [illegible] అని వాని సంస్కరణ కొరకు మేము జనుగవలసియుంటుందనీ.

కాని మనమే మన సంస్థలలో — మన ప్రజాసంస్థలలో ఇన్ని విధాలుగా [illegible] అవినీతి ప్రవేశపెడుతూయుంటే [illegible] ఎట్లా సంస్కరించగలము నైతికంగా ప్రజాసంస్థలను మనము ఉన్నతస్థితికి తీసుకపోగలిగినప్పుడే ప్రభుత్వాన్ని సంస్కరింప జేయగలగుతాము.

ప్రజాసంఘాలయొక్క ప్రతిబింబమే ప్రభుత్వము — [illegible] [illegible] యొక్క కీలక పతనం [illegible] [illegible] ప్రభుత్వాన్ని సంస్కరింపజూచుట పరిహాసాస్పదము అసంభవము కూడా —

రాష్ట్రమంతటా గాంధీ [illegible]

[illegible]జాతీయపక్షమువారి కృషి

సూర్యాపేట

సెప్టెంబరు ౨౯, ౩౦ తేదీలయందు [illegible] మహాత్ముని జన్మదినోత్సవము [illegible]

[illegible]

ఖమ్మంమెట్టు

(స్వ. వి:)

సెప్టెంబరు ౨౭ వ తేది దసరా ఉత్సవములు [illegible] గాంధీమహాత్ముని జన్మదినోత్సవ [illegible]

[illegible]

సూర్యాపేట

[illegible]

(పండిత విశ్వామిత్ర) సూర్యాపేట

[illegible]

హిరంగసభ ఆగిపోయినది

[illegible]

నారాయణపేట.

[illegible]

వనపర్తి పట్టాభిషేక వార్తలు

ఈ విశేషకరము పై అభిషేక సంగర్భమున "దర్బారు" లో [illegible] తాలూక్దారు [illegible] పట్టాభిషేక వార్తలు ప్రకటించుట లేదు

గో - వ - వం

ఆలంపూరు వార్తలు

తహసీల్దారు చర్యలు

(స్వ. వి.)

[illegible]

వె[రి వెంగళప్ప కవిత

హంబాబాద్ పత్తాభాయీ!

పూర్వం హైదరాబాదు రాష్ట్రంలోనికి తాను లు రాజాపదని శాసనం ఉండేది. అప్పటి హాష్యాల్ సాహెబ్ వచ్చినకర్వాత ఆశాసనా ఎగిపో రొయెను. హైదరాబాదు రతణాశాసనం చెప్పనప్పుడు ఉండినమాత్రంలో హూత్రప్రాయంగా పట్టాయలపై అంత ఎత్తిచేయబడింది అని వ్రాసిరి. తప్పాయలను రాష్ట్రములోనికి రానిస్తే రతా అవుతుందా! ఇది విచిత్ర పద్ధతి. వారు యిప్పుడు రాష్ట్రమంతటా వ్యాపించుకొన్నారు. వారిజీవనం వడ్డీజీవనం, వారి కథంతా చెప్పితే నాగరిక ప్రపంచం మూర్ఛపోతుంది. వారు ఉద్ధరిగా ఇట్టలిస్తారు. ఇంకేమైనా ఇస్తారు. లేదా నగదుకాకీయే ఇస్తారు. కాని అప్పులను వారు తీసు కోరు వడ్డీ తీసుకుంటుంటారు. ఆవడ్డీ ... నూరు గంటికి 300 లేక 400 ప్రకారం ఉంటుంది. ... అయినా ... వద్దకీసు కొంటారు. వడ్డీ వారంవారం నెలనెలకు వసూలు చేసుకొంటారు. ...

[illegible]

సన్న బియ్యంసున్న

ఆనాడు శ్రీనాథుడు ఐశ్వర్యంలో ఇట్లా వీట్టి నాడు.

"...
...
సన్నన్నము సున్న సుమీ
... ప్రజానందరకిట్లా"

ఈనాడు దారిద్ర్యముతో హైదరాబాదురాష్ట్రం ... సన్నన్నమా దొరకదు ...

[illegible]

ఉపవాసం హడ్తాళ్

[illegible]

రైతులకు ఇబ్బంది నష్టము

తక్కువధరలో ... రైతులకు నష్టము చేయుచున్నారు. ... కొనువారు ... చేతుల ... తక్కువనష్టము ... దొరుకును.

కట్టెలు ... ధర ...

పట్టాలు ...

... ఇస్తారు.

చందా వివరాలు
సంవత్సరమునకు ... సాలీరూపాయిలు
6 నెలలకు ౪ " "
బ్రిటిషిండియాకు చందా ౭ కల్దారు రూ.
విడి ప్రతిక ౦-౧-౪
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 19 — No 41 | *Published on every Monday and Thursday. Hyderabad-Dn.* | 9—10—1944

హైదరాబాదు విరారుల పాలకులగు

మ. ఘ. వ. శ్రీ నిజాం ప్రభువు వారు

నిజాం రాష్ట్ర సప్తమ

పారిశ్రామిక, అభివృద్ధుల ప్రదర్శన

ప్రారంభోత్సవము

౧౫ నవంబర్ ౧౯౪౪ ౧౫ జిల్‌హజ్ ౧౩౬౩హి.

౧౯ ఆద్రె ౧౩౫౪ ఫ నాడు

బాగ్ఆమ, హైదరాబాదునందు జరిపెదరు

పూర్తి వివరములకు:—

దివ్యగిబిషన్ కమిటీ ఆఫీస్
పబ్లిక్ గార్డెన్సు

నిజామాబాదు మతకలహం

హైదరాబాదు ప్రభుత్వము వారిట్లు ప్రకటన చేయుచున్నారు. ౨౫ అక్టోబరు నాడు దసరా సందర్భములో అల్లరి జరిగెను. సిక్కులు ఊరేగింపు జరుపుచుండెను వారొక మసీదుముందు గాపోయిరి ఒక సిక్కు ఏమో కోపం వచ్చేవరకు అన్నాడు. అక్కడి ముస్లింలకు కోపంవచ్చి రాళ్లు రువ్వినారు. సిక్కులలో కొందరు తుపాకులతో జం చిబ్బిరి. తగవు పెరిగెను. ఫలితం — ఒక సిక్కు చచ్చెను. వాడు తుపాకీ దెబ్బతో చచ్చెను. నగ్గురు సిక్కులు రా యింది తురకలు గాయాలు పొందినారు. రెండవ కొట్లాటలో ఒక అసిమను మగ్గురు జనాలు దెబ్బలు తిన్నారు. తర్వాత వచ్చిన సిక్కుకోసం కూడా చచ్చెను, విచారణ జరుగుతూ వున్నది.

... ...

ప్లేగు

ఈ క్రింది తాలూకాలలో ప్లేగు వ్యాపించినది ఉస్మానాబాదు, లాతూరు, కిల్లా, నెలగు అమ్మదపూర్, పుసింగాబాదు, ఖారూర్

తహసీల్దారుకు డాన్సులు
బీదలకు అన్నంలేదు. ఇక్కడ ౩౦౦౦రూ॥ విందులు

(గ్యా. వి.) ౨౩ అక్టోబరు సూర్యాపేట సూర్యాపేట తాలూకా తహసీలుదారు మార్పులగుటచే యీపురము నుండి వెళ్లుచున్నారు నాల్గు దినముల క్రితం వారి పీడ్కోలు సందర్భమైన విందులు పాటీలు చేసిరి. డాన్సులు వగైరాలు తేది శారులు ఆమ్లా స్థానికులు వర్తక్కు వగైరాలు మొదలగువారు దాదాపు మూడువేల రూపాయలకు పైగా ద్రవ్యమును వెచ్చించి విందులు చేసినట్లు తెలియుచున్నది. అన్ని విందులను ఆఫీసులోనే ఏర్పాటు చేసినారు. మొఖానాదారు దేశముఖులు వగైరాలనుండి చందాలు వసూలు చేసినట్లును తెలియుచున్నది— పన్నెండు పది మూడుదబ్బాలకు పైగా సెయ్యి ఖర్చు అయినది. పురమందు బీదప్రజలకు బియ్యము దొరకకపోయినను నీరుమారిపోయి యీసంపులో పెయ్యం తెప్పించుకోగలిగారు.

ఈ దినందాదాపు రెండు గంటలనుంచి తహసీలుదారుగారిని పురమందు మేళతాళములతో స్వామి ఊరేగింపు గూడా జరిగెను. నగదీయారము మొదలగు అనేక వస్తువులను కూడా బహూకరించి తమభక్తిని వెల్లడించుకున్నారు. వగైరాలు పట్టణము నుండి దొరలు చేరాలు వచ్చిరి ఈ నాల్గు రోజుల నుండి పూరంతా గా ఇక్కడ ఎక్కడ చూచినా దబ్బరా కంట్రోలు కాలములో తహసీల్దారుకు పిలుపు అపారమైపోయినది.

ప్రకటన
ఒక పెద్ద జెసిహరాజు

ఈఆస్తి బాకారంలో ముషీరాబాదు సిమెంటు రోడ్డుపై తోతారాం జవహరీ తోటకెదురుగా యున్నది. దీనికియిప్పుడు నెంబరు రూపాయల కిరాయదనూలు అగుచున్నది. ఇందులో రెండు తెంపుదల గల ముళ్ల భూమియున్నది. ఇంతేగాకమడి గలుయిల్లుగూడ కలిసియున్నవి ఈఆస్తి ౮ ఆజూర్ ౧౩౫౪ ఫ శుక్రవారము నాడు సాయంత్రము ౬ గంటకు అదేస్థలములో హర్రాజు కాగలదు వివరములు మావద్ద తెలుసుకొనగలరు.

గఫూర్ అండ్ సన్సు
ఆక్షనర్స్ కమీషన్ ఏజంట్సు,
(సలాబిల్డింగ్) పత్తర్‌బజార్ హైదరాబాదు

Printed & Published by ... at the ... Hyderabad ... Editor S. Pratap Reddy B.A. L.L.B.